జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 14 సెప్టెంబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

# ఆర్ కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



**మేడ్చల్, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)** రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బీసీ సేన విద్యార్థి సంఘం జాతీయ కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీసీ సేన నాయకులు ఆర్ కృష్ణయ్యను ఆయన నివాసంలో శనివారం కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య తో కేక్ కట్ చేయించారు. అరుణ్ యాదవ్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల చదువులకు, వారి స్కాలర్షిప్ ఫీజుల

2లో..

# ఒకట్రెండు నెలల్లో....
# కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్

- పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్పో శంషాబాద్ లో ప్రారంబించిన మంత్రి శ్రీధర్ బాబు
- 200 పైగా ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు, సేవలు ప్రదర్శన
- దేశ, విదేశాల నుంచి సందర్శకుల ఆగమనం
- రెండు రోజులలో ఇరవై వేల మంది వచ్చే అవకాశం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** ఒకట్రెండు నెలల్లో కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్ అనే పెద్ద ప్లాట్‌ఫారాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కిం గ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శంషాబాద్ ఎస్ఎస్ 'బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ 2025' పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ఎక్స్పోను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద సంస్థలతో పోటీపడేందుకు ఎంఎస్ఎంఈలకు సమానమైన వేదికను కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఒక యువ రాష్ట్రంగా దేశంలో తొలి ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించిందన్నారు. ఇది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పించేది, వేతనాలు అందించేది ఇవేనన్నారు. ఈ పరిశ్రమలకు సాంకేతికత ఎంతో అవసరమన్నారు. అయితే, అది తరచూ అందుబాటులో ఉండదన్నారు. అందుకే, ఏఐ గ్లోబల్ కన్వెన్షన్ నిర్వహించినప్పుడు ఎంఎస్ఎంఈలు తమ కార్యకలాపాల్లో కృత్రిమ మేధను అనుసంధానించేందుకు ప్రత్యేకంగా ప్రాధాన్యం ఇచ్చామన్నారు.ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ ఇది కేవలం ఒక ఎక్స్పో మాత్రమే కాదన్నారు. ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టం అన్నారు. ఈ వేదిక వందలవేల ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి, తమ పరిధిని విస్తరించడానికి సహాయపడిందని తెలిపారు. గోనాట్ 2025లో ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని

వివరాలు 4లో..

## శంషాబాద్ లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై
# హైడ్రా అధికారులు కొరడా

- 12 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా, అక్రమ నిర్మాణాలు
- ప్రహరీతో పాటు లోపల వేసిన షెడ్డులను భారీ పోలీసు బందోబస్తు వద్ద హైడ్రా కూల్చివేతలులి
- 12 ఎకరాల చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు

ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటుచేసిన హైడ్రా అధికారులు

శంషాబాద్ 500 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్న హైడ్రా



వివరాలు 5లో..

# ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం

## - కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** : కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ చిత్తారమ్మ టెంపుల్ వద్ద సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ శనివారం ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపుకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని రకాల వైద్య సమస్యలకు పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.




వివరాలు 2లో..

## ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా అవగాహన నడక




**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నగరంలోని దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిపై అవగాహన నడక నిర్వహించినట్లు ఐఎస్‌సీసీఎం హైదరాబాద్ చాప్టర్ ప్రతినిధి డా.మణిమాల రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'సెప్సిస్‌ను ఆపండి–ప్రాణాలు కాపాడండి' అనే అంతర్జాతీయ థీమ్‌తో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా సెప్సిస్ లక్షణాలు, ముప్పు కారకాలు, త్వరగా గుర్తించి చికిత్స, తదితరాల గురించి వివరించారు. సెప్సిస్ వల్ల ప్రతియేటా ప్రపంచ వ్యాప్తంగా కొన్నికోట్ల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఐఎస్‌సీసీఎం ప్రతినిధులు, డా.శ్యాం సుందర్, డా.చందన, డా.వెంకట రమణ, డా.భవానీ ప్రసాద్, డా.శ్వేత తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు.

## ఆర్ కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



**మేడ్చల్, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)** రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బీసీ సేన విద్యార్థి సంఘం జాతీయ కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీసీ సేన నాయకులు ఆర్ కృష్ణయ్యను ఆయన నివాసంలో శనివారం కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య తో కేక్ కట్ చేయించారు. అరుణ్ యాదవ్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల చదువులకు, వారి స్కాలర్షిప్ ఫీజుల రియంబర్స్మెంట్ కొరకు విస్తృతస్థాయిలో కృషిచేసిన ఘనత రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యదేనని కొనియాడారు. రానున్న రోజుల్లో ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో విద్యార్థుల సమస్యలపై పోరాడుతామని అరుణ్ యాదవ్ తెలిపారు. భగవంతుడు తన గురువు ఆర్ కృష్ణయ్యను ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## స్వచ్ వాయు దివాస్ వన మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వచ్ వాయు దివాస్, వన మహొత్సవం కార్యక్రమాల్లో భాగంగా దేవాలయంలో సుదర్శన హోమం లో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ వాయు దివాస్, వన మహొత్సవం కార్యక్రమాల్లో భాగంగా సెవెన్ హిల్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వచ్చిన భక్తులకు తులసి, మారేడు, మునగ, మెహందీ, రాణపాల, బంతి, మందారం తదితర మొక్కలను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి హార్టికల్చర్ విభాగం దాసు, వారి సిబ్బంది, నాయకులు, భక్తులు, డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి .. సన్మార్గం చూపించే దైవం గురువు

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)**ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిన్న సాయంత్రం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల నందు కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నిస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (కమృస్మా)ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ కరెస్పాండెంట్స్ అవార్డ్ సెరెమొని 2025 వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభోత్సవంగావించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజంలో బాలికల విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై చిన్నారులు చేసిన నాటకాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు అని అన్నారు. గురువులను సత్కరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కరెస్పాండెంట్లను ఎమ్మెల్యే వారి చేతులమీదుగా సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే



కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంఈవో రమేష్, కమృస్మా అధ్యక్షులు శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, ప్రెసిడెంట్ మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ డివిజన్ లో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

## దుర్గామాత దేవాలయానికి రూ.50వేల విరాళాన్ని అందించిన బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పర్యటనలో భాగంగా దీన్ దయాల్ నగర్ కాలనీలో టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ దీన్ దయాల్ నగర్ లో గత కొన్ని నెలలుగా రోడ్డు, డ్రైనేజ్ పైపులు వేయలేదని వాటి వల్ల బస్తీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని బండి రమేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే సిబ్బంది, జిహెచ్ఎంసి ఈ ఈ ఫోన్ చేసి మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో రోడ్డు వేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. అందులో భాగంగా గతంలో దీన్ దయాల్ నగర్ కాలనీ లో దుర్గామాత అమ్మవారి గుడి ప్రతిష్టకు బండి రమేష్ సందర్శించి 50 వేల రూపాయలు అమ్మవారి గుడికి ఇస్తానని మాట ఇచ్చారు. బస్తీకి వచ్చిన సందర్భంగా బస్తి ఆలయ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి కి రూ. 50,000/– చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, సాయిల్ యాదవ్, కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు, కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, దుర్గయ్య, అశోక్ కుమార్, నాగరాజ్, నరసింహ యాదవ్, మాన య్య, రాములు, మీనా, కుర్మయ్య, జగదీష్, ఆయాజ్, హమీద్, వరహాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలు నివసించే చోట ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం

## - కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ చిత్తారమ్మ టెంపుల్ వద్ద సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ శనివారం ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపుకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని రకాల వైద్య సమస్యలకు పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎంతో మంది నిరుపేదలు క్యాన్సర్, గుండె, రక్త పరీక్షలు మొదలగు వంటి వైద్య పరీక్షల నిమిత్తం ఈ శిబిరాన్ని వినియోగించుకోవడం ఇంత పెద్ద స్థాయిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం పై లైన్స్ క్లబ్ సభ్యులను మాధవరం కృష్ణారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, లైన్స్ క్లబ్ మెంబర్లు గంప నాగేశ్వరరావు, చంద్రశేఖర్, చంద్రమోహన్, రమేష్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, మూసపేట్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాయకులు జిల్లా గోపాల్, పంచశీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీనీ సన్మానించిన

## - బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గానికి బేరి రామచంద్ర యాదవ్ ఘనంగా శాలువాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మరియు మిత్ర బృందం కూడా శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా మారోజు ప్రభాకర్ చారి ఉపాధ్యక్షులుగా అంబిడి రఘు చారి ప్రధాన కార్యదర్శిగా పవిత్ర ఆంజనేయులు చారి ఆర్గనైజింగ్ సెక్రటరీగా బసవపురం నరేంద్ర చారీ కోశాధికారిగా పసుమాముల శ్రీధర చారి గౌరవ సలహాదారుగా వలబోజు మాణిక్య చారి సలహాదారుగా గోవిందా చారి కార్యవర్గంలో వలబోజు రవి కాంతా చారి పిడిశెట్టి వేణుగోపాల్ వలబోజు శ్రీకాంత్ చారి సుంకోజ్ సంతోష్ చారి నడిమింటి యాదగిరి గార్లను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీఐకి వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆహ్వానం మేరకు పాల్గొని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి తన పూర్తి మద్దతు తెలియజేస్తూ బీసీ ఐక్యవేదికలోకి మీరు కూడా మిత్ర బృందంగా ఏర్పాటు కొరకు పరస్పర సహకారం కొరకు మాతో పాటు పనిచేయాలని మీ ప్రతి సమస్యలో మేముంటామని చిన్న చిన్న సమస్యలను మీ కార్యవర్గం పరిష్కరించాలని పేర్కొనడం జరిగింది మొత్తంగా మన తెలంగాణ రాష్ట్రంలో బీసీలవి బానిస బతుకులైన ఆంగ్లేయులు నిజాం రాజులు అదేవిధంగా ఆంధ్ర పెద్దలు మరియు అగ్రవర్ణాల వారు మనల్ని దోచుకుని బానిసలుగానే ఉంచుతున్నారు కాబట్టి మీరందరూ సహకరించి బీసీ ఐక్యవేదిక అన్ని కులాలు అన్ని సంఘాలు మనమందరం కలిసి పోరాటం చేసి రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు పోదామని అధికారం అన్ని సమస్యలకు ఒక మాస్టర్ కి అని తెలియజేస్తూ మనమందరం కలిసి పనిచేద్దామని చెప్పడం జరిగింది ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులతో పాటు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శేరి లింగంపల్లి బాపునగర్ గోపి నగర్ అధ్యక్షులు హరి అభిమానంగా యన్ రెడ్డి కుశాల్ రెడ్డి రఘు చారు ఉపాధ్యక్షుడు,కృష్ణ చారి,బాల్రాజ్ యాదవ్, రఘు యాదవ్, రాఘవేందర్,, గోపి చారి,మరియు అభిమానులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే సహించేది లేదు

## - అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పంచమి కాలనీలో సుమారు రూ. 40 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును పూర్తిస్థాయిలో లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గణేషన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి

- పోషన్ ట్రాకర్ యాప్ లో ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలి
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్
- నార్సింగిలో రంగారెడ్డి జిల్లా తెలంగాణ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ మూడవ మహాసభలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పేర్కొన్నారు. ఈ సభ రాజ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం రంగారెడ్డి జిల్లా నర్సింహులు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మూడో మహాసభలు లకు ముఖ్య అతిథిగా ఆ యూనియన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఐసిడిఎస్ తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విధాన విద్యా విధాన%శీ% చట్టాన్ని తెచ్చిందన్నారు. ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం సిఫార్సులను అమలు చేస్తుందని, ఐసిడిఎస్ ను నిర్వీర్యం పరచడానికి నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గకరమన అన్నారు. ప్రీ ప్రైమరీ పిఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు విద్యాశాఖకు అప్పగించడం సరైంది కాదని, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణ వెనక్కి తీసుకొని ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ కి హెల్పర్స్ ఇవ్వాలని, వాలంటీర్లకిచ్చే అదనపు వేతనం అంగన్వాడీ టీచర్లకు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరిష్కరించాలని, బలోపేతం చేయాలని అంగన్వాడి టీచర్ హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో అంగనవాడి యూనియన్ ప్రధానజిల్లా కార్యదర్శి కవిత, అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కోశాధికారి నాగమణి, 25 మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా మహాసభల్లో ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్,అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు రుద్ర కుమార్, జగదీష్ జిల్లా కమిటీ మెంబర్ దేవేందర్, జిల్లా నాయకులు శ్రీను, ఎల్లేష్, నాయకులు గండిపేట మండలం సిఐటియు నాయకులు అశోక్. శ్రీనివాస్. లక్ష్మణ్ నాయక్. జనార్దన్ రెడ్డి. మైపాల్ యాదవ్. అనంతరావు. లక్ష్మణ్. నార్సింగ్ సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు సుధారాణి, జ్యోతి, శోభారాణి, కన్య, ఉషారాణి, రేణుక,రహిమ,నిర్మల మంజుల, లతా,లలిత,సుజాత తదితరులు పాల్గొన్నారు.




# నేడు దిల్కుష్ నగర్ లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాదయాత్ర...యుగంధర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజా పాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తూ సంక్షేమ పథకాలు చేరవేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పాలనను మరింత పటిష్టం చేసేందుకు నేడు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు బాలానగర్ డివిజన్ లోని దిల్కుష్ నగర్ లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాదయాత్ర నిర్వహించినట్లు ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన విభాగం, మహిళా విభాగం, కార్మిక విభాగం, విద్యార్థి విభాగం తదితర విభాగాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు హాజరు కావలని ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల అందజేత



**మేడ్చల్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** గుండ్ల పోచంపల్లి మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు దక్కాయి. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డెవ్ ఎలెట్ టెక్నాలజీ అనే సంస్థ వివిధ రంగాలలో వారి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను డేవ్ ఎలెట్ టెక్నాలజీ వారు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రధానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ కె.హనుమాజీ, డాక్టర్ రెహమాన్ పాషాలు ఉన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను తమకు ప్రధానం చేయడం గర్వించదగ్గ విషయమని అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు తెలిపారు. డేవ్ ఎలెట్ టెక్నాలజీ సంస్థ తమ ప్రతిభను గుర్తించి అవార్డులు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నేపథ్యంలో పలువురు ఉపాధ్యాయులు అవార్డులు అందుకున్న తోటి ఉపాధ్యాయులను అభినందించారు.

# ఆర్ కృష్ణయ్య కు జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జీ బ్రహ్మేంద్ర, తెల్ల హరికృష్ణ



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన సందర్భంగా విద్యానగర్ బీసీ భవన్ లోని వారి కార్యాలయంలో తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లు, విద్యార్థులకు హాస్టల్లో సీట్లు, గురుకుల పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేస్తూ, బిసి సంక్షేమం కోసం ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజలకు చేరువై నిస్వార్థంతో బీసీలకు ఆత్మగౌరవం కల్పించిన నాయకుడని అన్నారు. ఉద్యమ నేత అలుపెరగని పోరాటం చేస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

# జాతీయ వడ్డెర సంఘం మండల కమిటీ ఎన్నిక

**- మండల అధ్యక్షునిగా దండుగుల లింగం**
**- ఉపాధ్యక్షులుగా మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా దేరంగుల శివకుమార్**





**చేవెళ్ల సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):** జాతీయ వడ్డెర సంఘం చేవెళ్ల మండల నూతన కమిటీని శనివారం అత్తాపూర్ లోని జాతీయ వడ్డెర సంఘం భవనంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీధర్ గౌరవ అధ్యక్షులు రూపానీ లోకనాథం రాష్ట్ర అధ్యక్షులు వల్లేపు శివకుమార్ కార్యదర్శి దేరంగుల రామచంద్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండల జాతీయ వడ్డెర కమిటీ నియమించారు. మండల అధ్యక్షునిగా దండుగుల లింగం, ఉపాధ్యక్షులుగా దండుగుల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా దేరంగుల శివకుమార్ సంయుక్త కార్యదర్శిగా ఈడగొట్టి లక్ష్మణ్ కోశాధికారిగా దేరంగుల కుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... విద్య వైద్యం సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో వడ్డెరలను చైతన్య పరుస్తూ ముందుకు సాగాలన్నారు. సంఘ బలోపేతానికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... సంఘం ఐక్యత అభివృద్ధి కొరకు అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండుగుల రాజు రవి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ 1040 కేసులు పరిష్కారం




**చేవెళ్ల సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల కోర్ట్ లో ఈ నెల 8నుండి 13వరకు 6రోజుల పాటు జరిగిన జాతీయ లోక్ అదాలత్ శనివారం ముగిసింది. ఈ లోక్ అదాలత్ మొత్తం 1040 కేసులు పరిష్కారం కాగా రూ.24.18.300/- జరిమానాల ద్వారా ప్రభుత్వానికి చెల్లించారు. సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య, జూనియర్ సివిల్ జడ్జి విజయ్ కుమార్ ఉపాధ్యాయ్, రిటైర్డ్. న్యాయమూర్తి సాంబశివరావు, కోర్టు హాల్లో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు కేసుల వివరాలు వెల్లడించి ప్రకటన విడుదల చేశారు. ఇందులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 553 కాగా సిసి కాంప్రమైజ్ కేసులు 134, సిసి అడ్మిషన్స్ కేసులు 216, ఎస్ టిసి కాంప్రమైజ్ కేసులు 89, ఓ ఎస్ కేసులు 05 కాగా బ్యాంక్ సంబందించిన 17కేసులు ఉన్నాయి. పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ వేదిక అని అన్నారు.ఈ కార్యక్రమం అధ్యక్షులు జి. శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జి. కృష్ణగౌడ్, ఎం. నర్సిములు, ప్రధాన కార్యదర్శి సి. మహేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి కె. యాదగిరిగౌడ్, ఎజిపి శ్రీమతి. జె.గీతా వనజాక్షి, కార్యవర్గ సభ్యులు: టి. ప్రకాశం, ఎం.శివరాజ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఒకట్రెండు నెలల్లో కృత్రిమ మేధ

# ఇన్నోవేషన్ హబ్

- పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో శంషాబాద్ లో ప్రారంబించిన మంత్రి శ్రీధర్ బాబు
- 200 పైగా ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు, సేవలు ప్రదర్శన
- దేశ, విదేశాల నుంచి సందర్శకుల ఆగమనం
- రెండు రోజులలో ఇరవై వేల మంది వచ్చే అవకాశం







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** ఒకట్రెండు నెలల్లో కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్ అనే పెద్ద ప్లాట్‌ఫారాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శంషాబాద్ ఎస్ఎస్ 'బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ 2025' పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద సంస్థలతో పోటీపడేందుకు ఎంఎస్ఎంఈలకు సమానమైన వేదికను కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఒక యువ రాష్ట్రంగా దేశంలో తొలి ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించిందన్నారు. ఇది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పించేది, వేతనాలు అందించేది ఇవేనన్నారు. ఈ పరిశ్రమలకు సాంకేతికత ఎంతో అవసరమన్నారు. అయితే, అది తరచూ అందుబాటులో ఉండదన్నారు. అందుకే, ఏఐ గ్లోబల్ కన్వెన్షన్ నిర్వహించినప్పుడు ఎంఎస్ఎంఈలు తమ కార్యకలాపాల్లో కృత్రిమ మేధను అనుసంధానించేందుకు ప్రత్యేకంగా ప్రాధాన్యం ఇచ్చామన్నారు.ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ ఇది కేవలం ఒక ఎక్స్‌పో మాత్రమే కాదన్నారు. ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టం అన్నారు. ఈ వేదిక వందలవేల ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి, తమ పరిధిని విస్తరించడానికి సహాయపడిందని తెలిపారు. గోనాట్ 2025లో ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని చెప్పారు. సరైన అవకాశాలతో, పెద్ద కలలతో గ్లోబల్ స్టేజ్‌లో నిలబడే అవకాశాన్ని అందించడం మా లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టీ సతీష్ కుమార్, శ్రీ ఆదిత్య కెడియా రియల్టర్స్ ఎల్ఎల్పీ విష్ణు కుమార్ కెడియా, ఓపీపీఈఐఎన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అల్లూరి శ్రీనివాస్ రాజు, క్వాంట్రా క్వార్జ్ చైర్మన్ % మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ చంద్ర జైన్, లియో పాకర్స్ మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రద్ధా షా తదితరులు పాల్గొన్నారు

# నిధులు మంజూరుపై కాంగ్రెస్ నేతల హర్షం

**- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు**
**- ఎమ్మెల్యే యాదయ్య కృషి ఫలితంగానే హెచ్ఎండిఏ నిధులు మంజూరు**



**చేవెళ్ల సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషితో చేవెళ్ల మున్సిపాలిటీ, గ్రామాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయని డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ మండల పరిధిలోని గ్రామలలో సిసి రోడ్లు వీధి దీపాలకు హెచ్ఎండిఏ నిధులు 9 కోట్ల 90 లక్షలు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. అందులో భాగంగా శనివారం అభివృద్ధికై నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలాభిషేకం నిర్వహించారు. చేవెళ్లకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య కు డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వీరేం దర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య కృషి ఫలితంగా చేవెళ్ల మున్సిపల్ మండలానికి హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేశారని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే యాదయ్య అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు రానున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, గుండాల పిఎసిఎస్ చైర్మన్ నక్క బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, పడాల ప్రభాకర్, పండు గౌడ్, కేసారం శ్రీనివాస్, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, నరేందర్ గౌడ్, రవీందర్, శేఖర్ రెడ్డి, తలారం మాణిక్యం, మైపాల్ రెడ్డి, యాదయ్య గౌడ్, విజయ్, గోపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రామ్ రెడ్డి, శశిధర్ గౌడ్, విష్ణు, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై

# హైడ్రా అధికారులు కొరడా

- 12 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా, అక్రమ నిర్మాణాలు
- ప్రహరీతో పాటు లోపల వేసిన షెడ్డులను భారీ పోలీసు బందోబస్తు వద్ద హైడ్రా కూల్చివేతలులి
- 12 ఎకరాల చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు

ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటుచేసిన హైడ్రా అధికారులు

శంషాబాద్ 500 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్న హైడ్రా







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుంది. ఈ బాధ్యతను హైడ్రాకు అప్పగించిన ప్రభుత్వం, నగరంతో పాటు చుట్టుపక్కల ప్రభుత్వ భూముల కోసం జల్లెడ పడుతోంది. ఈ క్రమంలో ఇప్పటికే వందలాది ఎకరాలను స్వాధీనం చేసుకున్న హైడ్రా తాజాగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సాతంరాయ్ లో 500 కోట్ల రూపాయల విలువైన 12 ఎకరాల భూమిని శనివారం స్వాధీనం చేసుకుంది.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శాతంరాయ్ గ్రామంలోని సర్వే నంబర్ 17 లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమికి విముక్తి కల్పించింది. చుట్టూ నిర్మించిన ప్రహరీని, లోపల ఉన్న షెడ్డులను భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేసింది.

### ఇంటర్ బోర్డుకు కేటాయించిన భూమి స్వాధీనం

ఈ భూమిని రాష్ట ప్రభుత్తం 2011 లో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అయితే ఈ భూమి తమదంటూ స్థానికంగా నాయకులుగా చెలామణి అవుతున్న ఓ నాయకుడితో పాటు అనీష్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థ క్లెయిమ్ చేస్తోంది. ఈ మేరకు అక్కడ అనీష్ కన్స్ట్రక్షన్ సంస్థ బోర్డులు పెట్టింది. కబ్జాదారులు నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నించడం తో స్థానికులు హైడ్రాకు ఫోటోలను పంపించారు. రాళ్ళు రప్పలతో వ్యవసాయ వినియోగానికి అవకాశం లేని ఈ ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేస్తున్నామంటూ.. అసఫ్ జాహీ పైగా కుటుంబ వారసుల నుంచి కొన్నామంటూ కబ్జాదారులు చెబుతున్నారు. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు కూడా యిదే సమయంలో హైడ్రాకు ఫిర్యాదు చేసారు. యిలా స్థానికులతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు వారు యిచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. స్థానిక రెవెన్యూ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

### శంషాబాద్ మండలంలో పైగా భూములు లేవు

శంషాబాద్ పరిధిలో పైగా కుటుంబాలకు చెందిన భూములు లేవని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించారు. వేరే చోట ఉన్న ఆ భూముల రికార్డులను యిక్కడ చూపించి కబ్జాలకు పాల్పడినట్టు పేర్కొన్నారు. అనీష్ కన్స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన శ్రీపాద దేశ్ పాండే పలు భూముల వివాదాల్లో ఉన్నట్టు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. ఈ అంశాలన్నింటినీ పరిశీలించాక.శంషాబాద్ మండలం సాయమతంరాయ్ గ్రామంలో ఉన్న 12 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్న తర్వాత.. ఆక్రమణలను శనివారం భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా తొలగించింది. ఈ 12 ఎకరాలలో ఒక ఎకరం పరిధిలో వున్న కొన్ని నివాసాలు, ఒక దేవాలయం, మసీదును కాపాడుతూనే మిగతా భూమికి కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తున్నట్టు హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలి

### - సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ డిమాండ్ చేశారు.శనివారం సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గుడ్ల బిల్లులు పెంచిన వేతనం కనీస వేతనం 18,000 ఇవ్వాలని అన్నారు. ఈఎస్ఐ పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం అనంతరం రెండవసారి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు నీరటి మల్లేష్, రెండవసారి ఎన్నికైన అధ్యక్షులు కార్ గణేష్, ఉపాధ్యక్షులు సుధాకర్, సరిత, జనరల్ సెక్రెటరీ లావణ్య, సహాయ కార్యదర్శి సావిత్రి, కమలమ్మ, రాజేష్, రవీందర్, రామలక్ష్మి, కోశాధికారి లక్ష్మీదేవి,కమిటీ సభ్యులుమల్లమ్మ, పెద్ద గోల్కొండకల్పన, శాతం రాయినర్సింగ్ రావు, ఎయిర్పోర్ట్ కాలనీలావణ్య ,తొండపల్లిశివరాణి, చిన్న గోల్కొండయాదమ్మ ,తొండుపల్లిరజిత తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



### కార్మికులు సామాజిక భద్రత పథకాల లబ్ది పొందాలి

### -ఎన్జీఓ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ బ్రహ్మం, శ్రావణి

### - లేబర్, ఈ శ్రామ్ కార్డుల నమోదుకు దరఖాస్తులు

**యాచారం, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** మేడిపల్లి నక్కర్తలో అంకిత ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో శనివారం లేబర్, ఈ శ్రామ్ కార్డుల నమోదుకై దరఖాస్తులు స్వీకరించారు. లేబర్ కార్డులకై 80 దరఖాస్తులు, ఈ శ్రామ్ కార్డులకై 100 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎన్జీఓ నిర్వాహకులు తెలిపారు. సంఘటిత రంగంలో పనిచేసే కార్మికులంతా కార్డులు కలిగి ఉండాలని చెప్పారు. కార్మికులంతా సామాజిక భద్రత పథకాల.లబ్ది పొందాలని సూచించారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారిపై ఆధారపడిన వారికి రూ. 6 లక్షల బీమా సౌకర్యం, సహజంగా మరణిస్తే రూ. లక్ష వరకు భీమా సౌకర్యం లభించనున్నట్లు తెలిపారు. కార్మికులు నమోదు చేసుకున్న కార్డుల వివరాల ఆధారంగా స్కాలర్షిప్‌లు, పిల్లల విద్య, వివాహాల కోసం ఆర్థిక సహాయం వంటి అనేక ప్రయోజనాలు ఈ కార్డుల ద్వారా సమకూరనున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాల ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు. కార్మికులంతా కార్డుల ద్వారా కలిగే ప్రయోజనాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఎన్జీఓ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ బ్రహ్మం, శ్రావణి, మీ సేవా బాలరాజు ఉన్నారు.

# సాయినగర్ ఎంక్లేవ్ లో సమస్యల పరిష్కారానికి కృషి...





**సికింద్రాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినిపల్లి119డివిజన్ సాయి సాగర్ ఎంక్లేవ్ కాలనీలో వర్షం నీళ్లు,అదేవిధంగా డ్రైనేజీ నీటి వలన తలెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు తిరుపతి తెలిపారు.కాలనీ ప్రెసిడెంట్ భార్గవ్,మనీష్ లతో కలిసి కాలనీలో తలెత్తిన సమస్యలను శనివారం వారితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాలనీలో ఏర్పడిన సమస్యలు పరిష్కరించేందుకు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లి ఆయన సహాయ సహకారాలతో శాశ్వత పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిదంగా కాలనీలో వీధిదీపాలు,చెత్త డంపింగ్,దోమల సమస్య,మురుగు నీరు రోడ్లపై పారడం తదితర సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.అదేవిధంగా డివిజన్ లోని భవాని నగర్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మల సమావేశంలో పాల్గొన్నార ు.వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈనెల 17న జరిగే విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు రమేష్ చారి,రామలింగాచారి,సాయి చారి,హరిబాబు,ఉమాపతి,రవిశంకర్,ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

### పీఎంజే ఆధ్వర్యంలో అతిపెద్ద బ్రైడల్, హాఫ్ సారీ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్ ప్రారంభం



**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రపంచంలోనే అతిపెద్ద బ్రైడల్, హాఫ్, సారీ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్‌ను సూపర్ స్టార్ మహేష్ బాబు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న పీఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో నగరంలోని తాజ్ కృష్ణలో శనివారం ప్రముఖ నటి, యాంకర్ ఉదయభాను చేతులమీదుగా ప్రారంభించినట్లు పీఎంజే జ్యువెల్స్ చైర్మన్ కుశాల్ కంకారియా, ఎండీ దినేష్ కంకారియాలు ఒక ప్రకటనలో తెలిపారు. సమకాలీన వజ్రాలు, విభిన్న రంగుల రత్నాలు(జెమ్‌స్టోన్స్), సాంప్రదాయ పోల్కీలతో పాటు టెంపుల్ జ్యువెల్లరీ కళాఖండాలు, ఆకర్షణీయమైన జాదువా, కుందన్ సెట్‌లలో 20 వేలకు పైగా సరికొత్త డిజైన్‌లను వధువుల కోసం, హాఫ్, సారీ వేడుకలు, ఫ్యామిలీ ఫంక్షన్లు, రోజువారీ దుస్తులు కోసం ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ఈనెల 15 వరకు ఉంటుందన్నారు.

# 15లక్షల బోర్డు నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గం లోని1వ వార్డులో కంటోన్మెంట్ బోర్డు నిధులు15లక్షల 50వేల అభివృద్ధి పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద,బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ లు శనివారం ప్రారంభించారు.వార్డులోని ఉమ నగర్ లో 5లక్షలతో ఓపెన్ నాలాపై స్లాబ్ నిర్మాణం,అదేవిదంగా కడక్ పురలో10.50లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్బంగా బోర్డు నామినేటెడ్ సభ్యురాలు మాట్లాడుతు వార్డులో 2నిర్మాణ అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు ,భవిష్యత్ లోను పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపడతామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమ ంలో వార్డు అధ్యక్షులు జైపాల్ రాకేష్,రాష్ట్ర నాయకులు రాయిల్ల కుమార్,ఉమ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మొహమ్మద్ బద్రుద్దీన్,కాలనీ వాసులు అంజన్ కుమార్ యాదవ్,ఓం ప్రకాష్ యాదవ్,రమణ,దత్తాత్రేయ,నజీర్ొహుస్సేన్,అనిత,దమయంతి ,శాంతి ముదిరాజ్,ఏకాంబరం,బద్రు, దిలావర్,చోట ు,షాకిబ్,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు సామాజిక భద్రత పథకాల లబ్ది పొందాలి

### ఎన్జీఓ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ బ్రహ్మాం

### లేబర్, ఈ శ్రామ్ కార్డుల నమోదుకు దరఖాస్తులు



**యాచారం, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** మేడిపల్లి నక్కర్తలో అంకిత ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో శనివారం లేబర్, ఈ శ్రామ్ కార్డుల నమోదుకై దరఖాస్తులు స్వీకరించారు. లేబర్ కార్డులకై 80 దరఖాస్తులు, ఈ శ్రామ్ కార్డులకై 100 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎన్జీఓ నిర్వాహకులు తెలిపారు. సంఘటిత రంగంలో పనిచేసే కార్మికులంతా కార్డులు కలిగి ఉండాలని చెప్పారు. కార్మికులంతా సామాజిక భద్రత పథకాల.లబ్ది పొందాలని సూచించారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారిపై ఆధారపడిన వారికి రూ. 6 లక్షల బీమా సౌకర్యం, సహజంగా మరణిస్తే రూ. లక్ష వరకు భీమా సౌకర్యం లభించనున్నట్లు తెలిపారు. కార్మికులు నమోదు చేసుకున్న కార్డుల వివరాల ఆధారంగా స్కాలర్షిప్లు, పిల్లల విద్య, వివాహాల కోసం ఆర్థిక సహాయం వంటి అనేక ప్రయోజనాలు ఈ కార్డుల ద్వారా సమకూరనున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాల ద్వారా లబ్ది పొందవచ్చన్నారు. కార్మికులంతా కార్డుల ద్వారా కలిగే ప్రయోజనాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఎన్జీఓ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ బ్రహ్మం, శ్రావణి, మీ సేవా బాలరాజు ఉన్నారు.

# మణికొండలో మాజీ కౌన్సిలర్ పద్మారావు హంగామా

- వెంకటేశ్వర కాలనీ జనరల్ బాడీ సమావేశంలో రస భస
- కాలనీవాసులపై మాజీ కౌన్సిలర్, అతని అనుచరులు కర్రలతో దాడి
- పక్క ప్లాన్ తోనే కాలనీ సమావేశంలో మాజీ కౌన్సిలర్ దాడి
- అసోసియేషన్ సభ్యులు 2 కోట్ల వరకు అక్రమ వసూలు చేశారని ఆరోపణ





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** ఓ మాజీ కౌన్సిలర్ తన అనుచరులతో పాటు రెచ్చిపోయి కాలనీవాసులపై విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో కాలనీ అధ్యక్షుడు ఉపేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. అయితే అసోసియేషన్ సభ్యులు కొన్ని రోజులుగా రెండు వర్గాలుగా విడిపోయారు ఇందులో భాగంగా శనివారం సర్వసభ్య సమావే శం నిర్వహించుకోగా కాలనీలోని కొందరు సభ్యులు అధ్యక్షుడు ఉపేంద్ర నాథ్ రెడ్డిని నిలదీశారు. అదే క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం ఘర్షణ చోటు చేసుకోవడంతో స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మారావు తన అనుచరులతో కలిసి కర్ర లతో అసోసియేషన్ ప్రతినిధి రాజ్ కుమార్ తలను పగలగొట్టాడు. కుర్చీలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఒక్కసారిగా ఆ ప్రాంతం అంతా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. వెంటనే కాలనీవాసులు నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వ డంతో ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పోలీసులు అదుపు చేశారు. కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉపేంద్ర నాథ్ రెడ్డి ఏకపక్షంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు కావాలనే కక్షపూరితంగా దాడి చేస్తున్నారని మండిపడ్డారు.అసోసియేషన్ సభ్యులు ఇప్పటివరకు 2 కోట్ల వసూలు చేశారని, ఈ విషయంలో అడిగినందుకు కాలనీ జనరల్ బాడీ సమావేశంలో దాడి చేశారని ఆరోపించారు. రాజ్ కుమార్ అనే వ్యక్తినజ మాజీ కౌన్సిలర్ పద్మారావు కర్రతో కొట్టాడని తెలియజేశారు. అనంతరం అసభ్యకరంగా దూషిస్తూ స్టేజిపై నుండి దిగి దాడి చేశారన్నారు. పద్మారావు పదిమంది అనుచరులతో వచ్చి దాడి చేసి భయానక వాతావరణం సృష్టించారన్నారు. అసోసియేషన్ పేరుతో కొందరు భారీగా వసూలు చేస్తున్నారని కాలనీవాసులు మండిపడ్డారు. కాలనీ అధ్యక్షుడు ఉపేంద్ర నాథ్ రెడ్డి ఇష్టానుసారంగా ఏ పక్కపక్షంగా వ్యవహరిస్తూ రోడ్లు కూడా వేయించడం లేదని బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.నార్సింగి పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం బాధితులు కుటుంబ సభ్యులు నార్సింగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హిమాయత్ నగర్ వెళ్లే ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ విస్తరణ పనులు

- ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డ మూసివేత
- సర్వీస్ రోడ్ పై వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వెళ్లాలి- శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** సర్వీస్ రోడ్ పై వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వెళ్లాలని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ సూచించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తాల్ గూడ నుండి హిమాయత్ సాగర్ సర్వీసు రోడ్డు అయినా రాజేంద్రనగర్ టోల్ ప్లాజా నుండి నార్త్ రోడ్డు, సౌత్ రోడ్డు, 1.8 కిలోమీటర్ల దూరం ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ విస్తరణ పనులలో భాగంగా సర్వీస్ రోడ్ మూసివేసిన శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ వైపు నుండి హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డు మీదుగా కిస్మత్పూర్, రాజేంద్రనగర్, గచ్చిబౌలి వైపు ఓఆర్ సర్వీస్ రోడ్ మీదుగా వెళ్లే వాహనదారులందరూ గమనించాలని సర్వీస్ రోడ్ విస్తరణలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లు మూసి వేయడం జరిగిందన్నారు. ఈ రూట్లో వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ రూట్లలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు అయితే సింప్లెక్స్ నుండి 44వ జాతీయ గుండా ఆరాంఘర్, మెహదీపట్నం నుండి గచ్చిబౌలి వైపు వెళ్లాలని తెలిపారు. కారులు, లారీలు, భారీ వాహనాలు అయితే తొండుపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు వద్ద పై నుండి వెళ్లాలని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ సూచించారు.

# డిజైన్ వృత్తిలోని వాటాదారులను ఒకే వేదికపైకి తీసుకురావడం గిల్డ్ లక్ష్యం.

**సోమాజిగూడ,సెప్టెంబర్13(ప్రజాజ్యోతి)** : ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ భారతదేశంలోని ఇంటీరియర్ డిజైనర్లకు అత్యున్నత సంస్థ మరియు డిజైన్ పరిశ్రమలో ఉద్భవిస్తున్న ధోరణుల గురించి ఆలోచనలను పంచుకునే ఉద్దేశ్యంతో ఒకే వేదికపై ఆర్కిటెక్ట్లు, ఇంటీరియర్ డిజైనర్లు, ట్రేడ్ సభ్యులు మరియు విద్యావేత్తలను కలిగి ఉంటుందని సంస్థ ప్రతినిధులు అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ హెచ్ ఆర్ సి అనేది ఫెలోషిప్ ఈవెంట్లు, వర్క్షాప్లు, సెమినార్లు, ఫ్యాక్టరీ పర్యటనలు మరియు సాంకేతిక వర్క్షాప్లు, అవుట్ బౌండ్ ఈవెంట్లు మరియు వారసత్వ నడకల కోసం క్రమం తప్పకుండా సమావేశమయ్యే ప్రాక్టీసింగ్ నిపుణుల స్వచ్ఛంద సంస్థ. ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, ఆలోచనలను పంచుకోవడం, సమాచారాన్ని వ్యాప్తి చేయడం మరియు డిజైన్ డొమైన్ యొక్క సరిహద్దులను ముందుకు తీసుకెళ్లడం అనే ఉద్దేశ్యంతో డిజైన్ వృత్తిలోని అన్ని వాటాదారులను ఒకే వేదికపైకి తీసుకురావడం గిల్డ్ లక్ష్యం. 1996లో ప్రారంభమైనప్పటి నుండి, 800ం బలంతో హైదరాబాద్ రీజినల్ చాప్టర్ 34 అధ్యాయాల పాన్ ఇండియాలో మరింత డైనమిక్ మరియు శక్తివంతమైన ప్రాంతీయ చాప్టర్లలో ఒకటి. గత సంవత్సరంలో, చాప్టర్ అనేక మంది ప్రముఖ మరియు అవార్డు గెలుచుకున్న ఆర్కిటెక్ట్లు మరియు ఇంటీరియర్ డిజైనర్లను హైదరాబాద్కు తీసుకువచ్చిందన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

- మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభలకు సబితా ఇంద్రారెడ్డిని ఆహ్వానించిన
- టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ నాయకులు





**మహేశ్వరం, సెప్టెంబర్ 13,(ప్రజా జ్యోతి)**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈనెల 26న రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ యూనియన్ జిల్లా మహాసభలు కందుకూరు మండల కేంద్రంలో శుభం కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న కార్యక్రమానికి రావలసిందిగా మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గం టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి స్పందిస్తూ హాజరవుతానని తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ ఉంటారని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం సంక్షేమ కోసం ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తూ ఉంటారని వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యూనియన్ నాయకులు శ్రీరాములు, దేవేందర్,మహేశ్వరం టీ డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు తడక నర్సింహా, కార్యదర్శి సురేందర్, శ్రీనివాస్, రాజేంద్రనగర్ అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి బుచ్చన్న, శ్రీనివాసరావు, గణేష్, రాందాస్,శ్రీనివాస్, వెంకటేష్,సాయి, భాస్కర్, రాజేష్,శేఖర్, చంద్రశేఖర్ , నాగేష్, శివ, ముహమ్మద్ మాసూమ్ మొయినుద్దీన్ యూనియన్ జర్నలిస్టులు అందరూ పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీ వెంకటేశ్వర కాలనీ సర్వసభ్య సమావేశంలో ఘర్షణ, కర్రలు, రాడ్లతో దాడి

- ఒకరికి తీవ్ర గాయాలు,నార్సింగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- మాజీ కౌన్సిలర్ పద్మారావు, కాలనీ అధ్యక్షులు ఉపేంద్రనాథ్ రెడ్డి తోపాటు మరో నలుగురిపై కేసులు నమోదు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** కాలనీలోని సర్వసభ్య సమావేశంలో కాలనీవాసులపై దాడి చేసిన ఘటనలో 6 మంది పై కేసు నమోదు చేసిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండ మున్సిపాలిటీలో చోటు చేసుకుంది.నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నిక్నాపూర్ లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో శనివారం కాలనీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం కాలనీ అధ్యక్షుడు బొమ్మ ఉపేంద్ర నాథ్ రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేంద్రనాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిట్లు పద్మారావు అసభ్యకరంగా మాట్లాడుతుండగా అలా మాట్లాడొద్దని కాలనీకి చెందిన కాలనీ అసోసియేషన్ సభ్యులు రాజ్ కుమార్ అనడంతో వెంటనే అక్కడ ఉన్న మాజీ కౌన్సిలర్ బిట్లు పద్మారావు, అతని సోదరుడు బిట్లు బాబ్జి మరి కొంతమంది అతని అనుచరులు కర్రలు, రాడ్లను ఉపయోగించి రాజ్ కుమార్ పై దాడి చేయడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం పోలీస్ స్టేషన్కు వచ్చి తనపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రాజ్ కుమార్ ఫిర్యాదు. దాడికి పాల్పడ్డవారు శ్రీ వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ బొమ్మ ఉపేంద్ర నాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిట్లు పద్మారావు, షేక్ అరిఫ్ ఖాన్, బిట్లు బాబ్జి, విశ్వనాథ్, కోటేశ్వర్లు ఒక్కసారిగా బూతులు తిడుతూ తనపై దాడి చేశారని ఫిర్యాదు చేయడంతో 6 మంది పై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు



# గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**మంత్రి తుమ్మల దృష్టికి తీసుకువెళ్లిన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్13(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శనివారం ఆయన నివాసంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడుతూ గడ్డి అన్నారం వ్యవసాయం మార్కెట్ కమిటీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, కమిటీ సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, అంజయ్య, నవ రాజ్, జైపాల్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో అతిపెద్ద బ్రైడల్ హాఫ్ సారీ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్

## - సెప్టెంబర్ 13 నుంచి 15 వరకు తాజ్ కృష్ణలో జ్యువెల్లరీ ఎగ్జిబిషన్



**బంజారాహిల్స్,సెప్టెంబర్13(ప్రజాజ్యోతి) :** పిఎంజే జ్యువెల్స్ హైదరాబాద్ వారసత్వంగా 1964లో స్థాపించబడిన ఆభరణాల వ్యాపార వేదిక. పిఎంజే ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13 నుంచి 15 వరకు హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో ప్రపంచంలోనే అతిపెద్ద బ్రైడల్, హాఫ్ సారీ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిందని నిర్వాహకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమకాలీన వజ్రాలు, విభిన్న రంగుల రత్నాలు (జెమ్‌స్టోన్స్), సాంప్రదాయ పోల్కీలతో పాటు టెంపుల్ జ్యువెల్లరీ కళాఖండాలు, ఆకర్షణీయమైన జాదువా, కుందన్ సెట్‌లలో 20,000కు పైగా సరికొత్త డిజైన్‌లను వధువుల కోసం, హాఫ్-సారీ వేడుకలు, ఫ్యామిలీ ఫంక్షన్లు, రోజువారీ దుస్తులు కోసం ప్రదర్శిస్తున్నారు. పిఎంజే జ్యువెల్స్ చైర్మన్ కుశాల్ కంకారియా, పిఎంజే జ్యువెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కంకారియా ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అత్యంత ప్రజాదరణ పొందిన పిఎంజే తాజ్ కృష్ణ ఎడిషన్లపై ఈ ఏడాది ప్రదర్శిస్తున్న ఈ ఎగ్జిబిషన్ క్యూరేషన్, ఆభరణాల సేవలు, బ్రాండ్ స్థాయిని మరింత విస్తరిస్తుంది. హైదరాబాద్ వేదికగా విశ్వసనీయ కుటుంబాలకు జీవితంలో అత్యంత ప్రధానమైన ఆభరణాల వ్యాపారిగా ఉండాలనే బ్రాండ్ దార్శనికతను పునరుద్ఘాటిస్తుందన్నారు.

ఈ ప్రదర్శనలో ఎంపిక చేసుకోవడానికి 20,000కు పైగా డిజైన్‌లు, ఇవన్నీ ఒకే వేదిక మీద బ్రైడల్, హాఫ్-సారీ ఆభరణాల అతిపెద్ద క్యూరేషన్. హెరిటేజ్ టెంపుల్ మోటిఫ్‌లు, పోల్కీ సెట్‌ల నుండి మొదలు ఆధునిక డైమండ్ సూట్‌లు, రత్నాల వరకు కలెక్షన్, వివాహాలు, నిశ్చితార్థాలు, హాఫ్-సారీ పండుగ దుస్తుల కోసం రూపొందించబడింది. కుటుంబాలు, %చీ=×% క్లయింట్‌ల కోసం ఇంట్లో నుంచే ప్రయత్నించవచ్చు, వర్చువల్‌గా సంప్రదింపులు, పాత బంగారం మార్పిడి, పునఃరూపకల్పన (రీ-డిజైనింగ్), పాలిషింగ్, పునరుద్ధరణ, జీవితకాల కొనుగోలు లేదా మార్పిడి వంటి సేవలను పొందుకొవచ్చు

# విద్యా రంగంలో నల్లబోతుల సురేష్ కు ప్రతిష్టాత్మక పురస్కారం



**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :**ఇండియా బిజినెస్ ఎక్సి లెన్స్ అవార్డ్స్-25లో ఎక్సి లెన్స్ ఇన్ ఎడ్యుకేషనల్ ఇన్నోవేషన్' విభాగంలో అవార్డును మాజీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి, మాజీ కర్ణాటక లోకాయుక్త న్యాయమూర్తి ఎన్.సంతోష్ హెగ్డే చేతుల మీదుగా అందుకున్నట్లు స్కాలర్స్ ఛాంబర్, మణికొండ హైదరాబాద్ వ్యవస్థాపకులు నల్లబోతుల సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సురేష్ మాట్లాడుతూ ఈ అవార్డు ప్రదానోత్సవం ప్రగతి మీడియా నెట్‌వర్క్ ఆధ్వర్యంలో బెంగళూరు నగరంలోని హైదే పార్క్ ఓర్చర్డ్స్ లో అంగరంగ వైభవంగా జరిగిందన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణం తనకు ఉస్మానియా యూనివర్సిటీ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో లభించిన విలువైన విద్య, ఆచార్యుల మార్గదర్శకత అని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా వినూత్నతలను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## బస్తీలలో సమస్యల పరిష్కారానికే బస్తీ బాట...

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్...**





**సికింద్రాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**బస్తీవాసుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,కావాల్సిన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా బస్తీ బాట కార్యక్రమం చేపట్టినట్టు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.శనివారం తిరుమలగిరి 7వ వార్డు లాల్ బజార్ శాస్త్రి నగర్ లో క్షేత్రస్థాయిలో బస్తీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా బస్తీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,అస్తవ్యస్తంగా ఉన్న అంతర్గత రహదారులు,డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.శాస్త్రినగర్ బస్తీ మెత్తం కలియ తిరిగిన అనంతరం ఎమ్మెల్యే బస్తీ వాసులతో మాట్లాడుతు గత10ఏళ్ళ బిఆర్ఎస్ పాలనలో బస్తీలన్ని నిర్లక్ష్యానికి గురయ్యాయని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడంతో ఆయన ప్రత్యేక చొరవ చూపించి నిధులు కేటాయిస్తున్నరని తెలిపారు.అధికారులను సమన్వయం చేసుకొని బస్తీ అభివృద్ధికి నిధులు కేటాయించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగినేని సరిత,మురళీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీటీఈతో అవగాహన ఒప్పందం

**భారత విద్యార్థులకు అందుబాటులోకి గ్లోబల్ సరఫరా గొలుసు శిక్షణ**



**సోమాజిగూడ, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** లాజిస్టిక్స్, సప్లైచైన్ శిక్షణ ప్రపంచ అగ్రగామి సంస్థ అయిన బ్లూ ఓషన్ కార్పొరేషన్ తన ఫౌండేషన్ సప్లైచైన్ మేనేజ్మెంట్ కోర్సును భారతదేశంలోని ఏఐసీడీటీ ఆమోదించిన కార్యక్రమాల జాబితాలోకి తీసుకురావడానికి ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ .. ఈ ఒప్పందం ద్వారా అమెరికా ఏఎస్సీఎం గుర్తింపు పొందిన అంతర్జాతీయ ప్రమాణాల ఆధారిత కోర్సు, భారత విశ్వవిద్యాలయాల్లో అధికారికంగా చేరనుందని తెలిపారు. బ్లూ ఓషన్ గ్రూప్ సీఈఓ డా.సత్యమీనన్ మాట్లాడుతూ.. గత 28 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా 5 లక్షల మందికిపైగా నిపుణులకు శిక్షణ అందించిన అనుభవాన్ని కలిగి ఉందన్నారు. ఈ భాగస్వామ్యంతో దేశంలో ఉన్న విద్యాసంస్థల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల సరఫరా గొలుసు శిక్షణ అందుబాటులోకి రానుందన్నారు.

## ప్రజా వైద్యశాలకు 5 లక్షలు జరిమానా

**- నిబంధనలు అతిక్రమించి ఆసుపత్రి సీల్ తీసిన వైనం**

**చేవెళ్ల సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):**అధికారులు సీజ్ చేసిన ప్రజా వైద్యశాల (నర్సింగ్ హోమ్ ) ను నిబంధనలు అతిక్రమించి డాక్టర్. విజయ్ బిల్డింగ్ యజమాని సీల్ ఓపెన్ చేసినందుకు క్లినికల్ యాక్ట్ బ్లెస్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రూ. 5 లక్షలు జరిమానా విధించారు. జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు జరిమానా విధించామని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రకటన విడుదల చేశారు. మే 29 న ఆపరేషన్ వికటించి కేసారం గ్రామానికి చెందిన కళ్లెంల నర్సింలు చనిపోయారని కుమారుడు కళ్లెంల శ్రీకాంత్ స్థానిక పిఎస్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. జిల్లా వైద్యాధికారులు మే 30 న ప్రజా వైద్యశాలను సీజ్ చేశారు. నిబంధనలు అతిక్రమించి ఆస్పత్రి సీల్ ను డాక్టర్ యజమాని ఓపెన్ చేసి నడిపిస్తున్నారు. నడిపిస్తున్నారని ఫిర్యాదుతో డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు మరోసారి ఆస్పత్రికి సీల్ వేశారు. నిబంధనలు అధిక్రమించిన ప్రజా వైద్యశాల కు 5 లక్షలు జరిమానా విధించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఆసుపత్రులు పనిచేయాలని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సమాజ సేవలో విగ్నేష్ గౌడ్

- రేగడి ఘనపూర్ వడ్డెర బస్తి మధ్య రాకపోకలను పునరుద్ధరణ
- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న విగ్నేష్ గౌడ్
- మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి 51 వేలు విరాళం
- విగ్నేష్ గౌడ్ ను సన్మానించిన గ్రామస్తులు









**చేవెళ్ల సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):**సమాజ సేవ అతని లక్ష్యం. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎక్కడ సమస్య వచ్చిన అతను ముందుంటాడు. విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తే వారిని ప్రోత్సహిస్తాడు. ఆలయాల నిర్మాణాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తాడు. కష్టం వచ్చిందని అతనికి తెలిస్తే చాలు నేను ఉన్నానంటూ తన వంతు సాయం అందిస్తాడు. అతను ఎవరో కాదు చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కందికొండ విగ్నేష్ గౌడ్. ఇటీవల కురిసిన వర్షాలకు రేగడి ఘనాపూర్ వడ్డెర బస్తి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చేవెళ్ల న్యూస్ వేదికగా సమస్యను తెలుసుకున్న విగ్నేష్ గౌడ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చేవెళ్ల న్యూస్ వేదికగా హామీ ఇచ్చాడు. ఇచ్చిన హామీని శనివారం నిలబెట్టుకున్నాడు. రేగడి ఘనపూర్ వడ్డెర బస్తి మధ్య రాకపోకల కోసం సొంత ఖర్చులతో పైపులు వేసి మట్టి పోయించి రాకపోకల సమస్యను పరిష్కరించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు గ్రామస్తులతో శభాష్ విగ్నేష్ గౌడ్ అని అందరి నోట ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువనాయకుడు విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ... సమాజ సేవలో తన వంతు భాగ్య స్వామ్యం ఉంటుందని సంపాదించిన దాంట్లో ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవలో ఉంటానని అన్నారు. ఘనాపూర్ వడ్డెర బస్తి వాసుల రాకపోకలు నిలిచిపోయి బాధపడుతున్న ప్రజల ఇబ్బందులను తీర్చడం నాకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు. భవిష్యత్తులో కూడా సేవ కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానని పేర్కొన్నారు.

**ఆలయ నిర్మాణం కు 51 వేలు విరాళం**

చేవెళ్ల మండల పరిధిలోని రేగడి ఘనపూర్ గ్రామంలో నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి ఆలయానికి గొల్లపల్లి గ్రామానికి చెందిన కందికొండ విగ్నేష్ గౌడ్ తనవంతుగా 51 వేలు విరాళంగా అందించారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగ్యస్వామ్యం కావడం సంతోషమన్నారు.

**సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రశంసలు**

సమస్యను పరిష్కరించిన విగ్నేష్ గౌడ్ ను చేవెళ్ల న్యూస్ వేదిక ద్వారా పలువురు అభినందించారు. మాటలు కాకుండా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న యువ నాయకుడు విగ్నేష్ గౌడ్ ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. నిజమైన సేవ దృక్పథంతో తండ్రికి తగ్గ తనయుడిగా కందికొండ విగ్నేష్ గౌడ్ ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.

## 75వ మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

**-తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియాలి**

**- బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి**



**మహేశ్వరం, సెప్టెంబర్ 13,(ప్రజా జ్యోతి)** 75వ మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారితెలిపారు.భారతీయ జనతా పార్టీ మీర్పేట్ కార్పొరేషన్ కార్యాశాల బిజెపి రాష్ట్ర శాఖ జిల్లా శాఖ పిలుపుమేరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02.వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవా పక్షం మండల మున్సిపల్ స్థాయి కార్యక్రమాల నిర్వహణ గురించి మీర్పేట్ కార్పొరేషన్ నంది హిల్స్ రోహిత్ గార్డెన్ లో కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్ రావడం జరిగిందని తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నేత, పాపయ్య గౌడ్ పిలుపునిచ్చారు.అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో జరిగిన సేవా పక్వాడా కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాపయ్య గౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసి తీరాలి. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణకు స్వేచ్ఛ లభించింది. ఈ చరిత్రను కొత్త తరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని అన్నారు.అలాగే, ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 75వ మోడీ గారి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 75 మంది యువత రక్తదానం చేయాలని కోరారు.అదేవిధంగా, సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్‌లో జాతీయ పతాకం ఎగురవేయాలని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు ద్యాసాన్ని తిరుపతిరెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తంగి కరుణానిధి, సేవా పక్వాడా మున్సిపల్ కన్వీనర్ చిల్లంపల్లి రాజశేఖర్, కో కన్వీనర్ లిక్కి కృష్ణారెడ్డి కుంభం వెంకటేష్ గౌడ్, బిజెపి ఉపాధ్యక్షులు సంపత్ వెంకట్ రెడ్డి, కుందడి లత, కసోజు అర్పిత చారి, వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోలి శ్రీనివాస్ రెడ్డి, విక్కి సాగర్, దాస్.బీజేవైఎం నాయకులు మన్యం రవీందర్ రెడ్డి రాఘవేందర్ గౌడ్, బొంత కృష్ణ,మనీష్ ముదిరాజ్, మురళి చారి, హనుమంతు, ప్రశాంత్, సాయిలు, శ్రీనివాస్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని

**రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి రాధిక**

**రాజేంద్రనగర్ లో జాతీయ లోక్ అదాలత్ లో 2,651 కేసుల పరిష్కారం**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక పేర్కొన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోజాతీయ లోక్అదాలత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా మొత్తం 2,651 కేసులను పరిష్కరించారు.ఇందులో రాజీపడిన కేసులు 193,అడ్మిషన్ కేసులు 414, డంకన్ డ్రైవ్ కేసులు 1740, విద్యుత్ చౌర్యం కేసులు 173, ఇ-పెట్టి కేసులు 131 లను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో 11వ అదనపు న్యాయమూర్తి నీలిమ, 13 వ అదనపు న్యాయమూర్తి నిష్క పాత్రుడు, అదనపు న్యాయమూర్తులు నరేష్, రత్నకుమారి, స్పెషల్ కోర్టు న్యాయమూర్తి శోభ, ఏపీపీ ప్రవీణ్ నాయక్, సంగీత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసోజు యాదగిరి,కార్యదర్శి బందయ్య, లోక్అదాలత్ సభ్యులు వెంకట్ రెడ్డి, సుదర్శన్, ప్రవీణ్ కుమార్, శ్రీ ధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,సుజాత,వరప్రసాద్,శ్రీనివాసులు,ణేశ్వర్ చారి, తలారి శ్రీశైలం, కోర్టు సిబ్బంది సత్యనారాయణ, రవీందర్, వెంకటరంగారెడ్డి,నరేష్ గౌడ్, సంబంధిత ఠాణాల ఎస్ హెచ్ ఓ లు,సిబ్బంది,బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 4వేల237కేసులు పరిష్కారం

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**కాజీపేట,నాంపల్లి,పర్లి కోర్టులలో రైల్వే ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పర్యవేక్షణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 4,237కేసులు పరిష్కరించినట్లు ఆర్ పి ఎఫ్ సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆలకుంట నవీన్ కుమార్ తెలిపారు.అదేవిదంగా విచారణ సమయంలో నేరస్థుల నుండి లక్షల72వేల100జరిమానాలు వసూలు అయినట్లు తెలిపారు.కాజీపేట కోర్టు పరిధిలో 4వేల211కేసులు పరిష్కరించి,4లక్షల30వేల100,అదేవిదంగా నాంపల్లి ఎక్సైజ్ కోర్టు పరిధిలో 13కేసులు,29వేల జరిమానాలు,పార్లి సిజెజెడి కోర్టులో 13కేసులు,13వేల జరిమానాలు వసూలు అయినట్లు ఆయన పేర్కొన్నారు .సికింద్రాబాద్ డివిజన్ లో రైల్వే చట్టాన్ని అమలు చేయడానికి,రైల్వే ప్రాంగణాలలో ప్రయాణికుల భద్రత,క్రమశిక్షణకై నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.కక్షీదారుల కేసులను త్వరగా పరిష్కరించడానికి జాతీయ లోక్ అదాలత్ సమర్థవంతమైన వేదికను అందించిందని ఆయన పేర్కొన్నారు.సికింద్రాబాద్ డివిజన్ ఆర్ పి ఎఫ్ రైల్వే చట్టంలోని సెక్షన్‌లను కఠినంగా అమలు చేయడం,ప్రయాణికులకు సురక్షితమైన,క్రమబద్ధమైన,అనుకూలమైన రైల్వే వాతావరణాన్ని పెంపొందించడానికి కట్టుబడి ఉందన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ ఉషా కిరణ్**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్13(ప్రజా జ్యోతి):** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు, మోమిన్ పెట్, బూరుగుపల్లి, (పాత కలెక్టర్ ఆఫీస్) వికారాబాద్ జిల్లాలో పిజిటి ఫిజిక్స్, కెమిస్ట్రీ ఇంగ్లీషు మీడియంలో బోధించుటకు మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని ప్రిన్సిపాల్ ఉషా కిరణ్ తెలిపారు. కెమిస్ట్రీ ఫిజిసిక్స్ బోదించుటకు ఎమ్మెస్సీ, బీఈడీ చదివిన వారు అర్హులు అని అన్నారు.ఈనెల 16-09-2025 మంగళవారం ఇంటర్వ్యూ తో పాటు డెమోస్ నిర్వహించబడును. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. సమచారం కోసం ఈ క్రింది ఫోన్ నంబర్స్ 6301013028, 7981718918, సంప్రదించాలన్నారు.

# పాఠశాల పాత భవనమే డ్రగ్స్ తయారీ కేంద్రం..

**- 7కిలోల ఆల్ఫాజోలం ట్యాబ్లెట్ లు స్వాధీనం..**

**- 20లక్షల నగదు స్వాధీనం చేసుకున్న అధికారులు..**






**సికింద్రాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూతపడిన మేధా అనే పాఠశాల ఓల్డ్ బిల్డింగ్ లో యాంటీ డ్రగ్స్ ఈగల్ టీం అధికారులు శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు.విశ్వసనీయ సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించిన ఈగల్ టీంకు పాఠశాలలో ఆల్ఫాజోలంతో మత్తు పదార్థాలు తయారు చేసే యంత్రాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు.పాత పాఠశాల భవనంలో మత్తు పదార్థాలు తయారు చేస్తున్నట్లు గుర్తించిన ఈగల్ టీం నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.అయితే గత కొంతకాలంగా మూతపడిన పాఠశాల పాత భవనంలో అక్రమంగా మత్తు పదార్థాలను తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ దాడిలో ఆరుగురు నిందితులను అదుపులో తీసుకున్నట్టు సమాచారం.అయితే ఈ ఆపరేషన్ లో విస్తుపోయే విషయాలు భయట పడ్డాయి.పాఠశాల డైరెక్టరే పాఠశాలను డ్రగ్స్ తయారీ కేంద్రంగా మార్చినట్లు అధికారులు గుర్తించారు .పాఠశాల ఆఫీస్ రూమ్ తో పాటు మరో 2గదులలో ఈ మత్తు పదార్థాలు తయారు చేస్తున్న పరికరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అధికారులు స్వాధీనం చేసుకున్న ఆల్ఫాజోలం సుమారు కోటి రూపాయలు విలువ ఉంటుందని సమాచారం.ఈ సోదాల్లో కిలోల కొద్దీ ఆల్ఫాజోలం,20లక్షలకు పైగా నగదు,కలు లో కలిపి మత్తు పెంచే పౌడర్ స్వాదీనం చేసుకున్నారు.అదేవిధంగా అల్ఫజోలం తయారీకి ఉపయోగించే యంత్రాలు,సామాగ్రి కూడా పోలీసులు సీజ్ చేశారు .ప్రాథమిక విచారణలో ఈ కేంద్రాన్ని కొంతమంది స్థానికులు,ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులతో కలిసి నడిపిస్తున్నారని,ఈ మత్తు పదార్థాలను నగరంలోని కొన్ని కల్లు కంపౌండ్ లకు,ఇతర జిల్లాలకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది.కాగా జయ్ ప్రకాష్ గౌడ్ అనే వ్యక్తి గత కొద్దిరోజుల నుండి అల్ఫాజోలం,డైజోఫాం తయారీ చేస్తు నగరంతో పాటు వివిధ జిల్లాలలోని ప్రాంతాల్లో కల్తీకల్లు తయారు చేసే వారికి అమ్మతున్నాడని,అంతేకాకుండా స్టాంపుల వెనుక వైపు భాగంలో ఉండే గమ్ముకు,చిన్నపిల్లలు కొనుగోలు చేసె చాక్లెట్ లలో సైతం ఈ డ్రగ్స్ పౌడర్ వాడుతు ప్రజలు, చిన్నారులు మత్తు పదార్థాలకు బానిసలు అయ్యే విధంగా వ్యవహరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం.

# యూనివర్సిటీల్లో అనాధలకు 3 శాతం రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలి

-అనాధల పక్షాన రెండు దశాబ్దాల సుదీర్ఘ పోరాటంలో మరో విజయం నమోదు

-అన్ని యూనివర్సిటీల్లో 3 శాతం రిజర్వేషన్స్ కు జీవో విడుదల

-అంజలీ తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు బొక్క వెంకటయ్య



**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** గత రెండు దశాబ్దాలుగా తాను చేస్తున్న పోరాటాల ఫలితంగా అనాధలకు తెలంగాణలో అన్ని యూనివర్సిటీల్లో 3 శాతం రిజర్వేషన్స్ జీవోను 132/ఎంఎస్/2025న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అంజలీ తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య తెలిపారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జిఓ ఎంసీ నెం.47ను 31-02-2010 తీయించానని, కానీ అది తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో అనాధలకు 3 శాతం రిజర్వేషన్ 1వ తరగతి నుండి 10 వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ వరకు గురుకులాల్లో అమలవుతున్నాయని కానీ మిగతా డిగ్రీ కళాశాలలు, రాష్ట్రం మొత్తంలో ఉన్న ఉస్మానియాతో పాటు మిగతా యూనివర్సిటీలల్లో అమలు కాలేదన్నారు. అందుకు మెమో నం.132/ఎంసీ/2024.సం.లో తేదీ 12/02/2024 నాడు, మెమో నెం.132/ఎంసీ/2025 తేదీ12/09/2025 విద్య శాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్రం మొత్తంలో ఉన్న అనాధలకు, కేజీ టూ పీజీ, పీహెచ్డీ వరకు అన్ని స్కూల్స్ లలో, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, పీహెచ్డీ, వరకు అన్ని కళాశాలలో 3 శాతం అడ్మిషన్స్ లు తీసుకోవాలని, అన్ని యూనివర్స్ సిటీ లకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కానీ కొన్ని యూనివర్సిటీస్ అడ్మిషన్స్ ఇస్తున్నారు, కొందరు ఇవ్వడంలేదన్నారు. అందుకే మళ్ళీ ఈ ఆదేశాలు ఇప్పియడం జరిగిందన్నారు. తాను ఇంటర్ చదువుకొనే టైంలో 2000 సం.లో సీటు రాక చాలా అవస్థలు పడ్డానన్నారు. అప్పట్లో గత హోమ్ మినిస్టర్ దేవేందర్ గౌడ్ నివాసం మినిస్టర్స్ క్వార్టర్స్ కుందన్ బాగులో వారి ఇంటి దగ్గర అనేకసార్లు సీటు ఇప్పిస్తారేమని కలవడానికి చాలా ప్రయత్నాలు చేశానని కానీ వారు వారు అపాయింట్మెంట్ ఇవ్వలేదు, కలవలేదన్నారు. ఆరు నెలల వరకు అక్కడే ఉంటూ అపాయింట్మెంట్ కోసం వెయిట్ చేసిన సాయంత్రం కాగానే పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో పెట్టేవారని, తరువాత ఉదయం విడిచి పెడితే మళ్లీ అక్కడ మినిస్టర్ క్వార్టర్స్ దగ్గర పోయి ఉండేవాడిని తెలిపారు. అలాగే ఆరు నెలలు అక్కడే ఉండవలసి వచ్చిందని, రోజు మినిస్టర్ బయకు వెళ్తుంటే కారుకు అడ్డం పండుకోవడం జరిగిందన్నారు. అప్పుడు మినిస్టర్ కారు దిగి ఎందుకు ఇలా చేస్తున్నారని అడగగా నాకు సీటు కావాలని మినిస్టర్ కి చెప్పడం జరిగిందన్నారు. మినిస్టర్ వెంబడే కలెక్టర్ తో మాట్లాడి వీరికి సీటు ఇప్పియ్యండని కలెక్టర్ కి ఆదేశించడం జరిగిందన్నారు. కలెక్టర్ సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ మేడంతో మాట్లాడి నాకు సీటు ఇప్పించడం జరిగిందన్నారు. తాను అనేకసార్లు అరెస్టు కావడం, రోడ్లమీద, బస్టాండ్లలో, పోలీస్ స్టేషన్లో ఉండి చాలా ఇబ్బందులు పడ్డానన్నారు. తనలాగా రాష్ట్రంలో ఏ ఒక్క అనాధ ఇబ్బంది పడకూడదని ప్రభుత్వంతో పోరాటం చేసి అనాధల సంక్షేమం కోసం ఎన్నో జీవోలు తీయించానని తెలిపారు. గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని రోజు ఉదయం 8:30 నుండి 9:30 వరకు వారు ప్రజదర్బర్ పెట్టి ప్రజల్ని కలిసే వారుని, ఆ సమయంలో తాను వెళ్ళి రాష్ట్రంలో అనాధలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న సంగతి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అనాధలపై దయఉంచి 3 శాతం రిజర్వేషన్ కల్పించాలని వేడుకోవడం జరిగిందన్నారు. అప్పుడు సీఎం స్పందించి 3 శాతం రిజర్వేషన్ అనాధలకు కచ్చితంగా పెట్టిస్తాని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వారు అన్న మాట ప్రకారంగా జీవో ఎంఎస్ 47ను తేదీ 31. 8.2010 ఆర్డర్ ఇప్పించినారని, కానీ అది అన్ని రెసిడెన్షియల్ లో అమలు అవుతున్నదని, కానీ రాష్ట్ర మొత్తం డిగ్రీ, పీజీ కళాశాలలో పీహెచ్డీ యూనివర్సిటీలలో అనాధలకు 3 శాతం శాతం సీట్లు ఇవ్వడం లేదన్నారు. అలా ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రంలో అనాధలు తీవ్రంగా ఇబ్బందులకు గురై చదువుకోలేక పోతున్నారన్నారు. 2024 సంవత్సరంలో చాలామంది అనాధలు వచ్చి తనను వేడుకొన్నారని, అన్ని యూనివర్సిటీలలో 3 శాతం రిజర్వేషన్ అమలుకు చేయించండని, లేకపోతే మేము చదువుకోలేని పరిస్థితిలో ఉన్నామని వేడుకోగా నేను వారికి ధైర్యం చెప్పి విద్యాశాఖ సెక్రటరీతో మాట్లాడి మీకు సీట్లు ఇప్పించే విధంగా కృషిచేసి ఇప్పిస్తానని హామీ ఇచ్చినన్నారు. మెమో నంబర్ 132/ఎంసీ/2024 తేదీ 12 /02/2024 నాడు గత సెక్రటరీ ఆదేశాలు ఇచ్చినారని, అయినా ఇంకా కొన్ని యూనివర్సిటీలు అనాధలకు సీట్లు ఇవ్వడం లేదన్నారు. ఈ సంవత్సరంలో మళ్ళీ కొంత కొంతమంది అనాధలు నా దగ్గర వచ్చి మాకు యూనివర్సిటీలో 3 శాతం సీట్లు రావడం లేదని వేడుకోవడం జరిగిందన్నారు. నేను మళ్ళీ ప్రభుత్వంతో మాట్లాడి మేమో నంబర్ 132/ఎంసీ/2025, తేదీ 12.09.2025 నాడు అన్ని యూనివర్సిటీలకు విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రం మొత్తంలో ఉన్న అనాధలకు అన్ని డిగ్రీ, పీజీ కళాశాలలో పిహెచ్డి యూనివర్సిటీలలో అడ్మిషన్లు కచ్చితంగా 3 శాతం ఇవ్వాలని ఆదేశం ఇవ్వడం జరిగిందన్నారు. ఇది అనాధల విజయంగా వెంకటయ్య పేర్కొన్నారు.

# దివ్యాంగుడికి అండగా కేఎల్ఆర్

**- కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమం**
**- దివ్యాంగుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన**
**- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**
**- కెఎల్ఆర్ ను కలిసిన దాసర్లపల్లి కాంగ్రెస్ నేతలు**



**మహేశ్వరం , సెప్టెంబర్ 13,(ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇళ్ల మంజూరు గ్రామాల్లోని ఇందిరమ్మ కమిటీలే ఫైనల్ చేస్తాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు సరిత మల్లేష్ యాదవ్ కు తొలివిడతలో ఇల్లు మంజూరు చేయాలని తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కిచ్చెన్నను కలిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ సహా పలువురు విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందిన లక్ష్మారెడ్డి దివ్యాంగుడు మల్లేష్ యాదవ్ దగ్గరకు వచ్చి ఇల్లు మంజూరు చేసేలా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వ ప్రతినిధులను కోరారు. అర్హత కలిగిన మల్లేష్ ఆర్థిక, స్థితిగతులను విచారించి రంగారెడ్డి జిల్లా హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారు. దీంతో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, సరితమల్లేష్ కుటుంబసభ్యులు కేఎల్ఆర్ కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, సన్నబియ్యం, ఉచిత బస్సుప్రయాణం సహా ప్రభుత్వ సంక్షేమపథకాలు నిరంతర ప్రక్రియగా అందిస్తామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

# వసతి గృహాల అభివృద్ధికి తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరం

**-విద్యార్థులకు కల్పించే మౌలిక వసతుల పై తల్లిదండ్రులతో ముఖాముఖి**
**-తల్లిదండ్రుల సమావేశంలో వసతి గృహం అధికరి గోవిందు**



**తాండూర్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :-** షెడ్యూలు కులాల సంక్షేమ వసతి గృహం అభివృద్ధి కోసం తల్లిదండ్రుల సహకారం ఎంతైనా అవసరమని వసతి గృహం సంక్షేమ అధికారి (హెచ్ డబ్లు ఓ)గోవింద్ వసతి గృహం విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. శనివారం రోజు తాండూర్ పట్టణ శివారులోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశానికి సాధన స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ రమేష్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం సంక్షేమ అధికారి గోవింద్ మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ వెల్ఫేర్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వసతి గృహములోని విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. ఇట్టి సమావేశంలో విద్యార్థుల దినచర్య విద్యాభ్యాసం వసతి గృహంలోని మౌలిక సదుపాయాలు వారికి అందుతున్న ఆహారం వంటి విషయాలపై నేరుగా తల్లిదండ్రుల ముందే చర్చించె అవకాశాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు మంచి వసతి,విద్య వంటి వాటిపై ప్రత్యేక ప్రణాళిక చేశామన్నారు. విద్యార్థుల స్థితిగతులను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు స్థితి గతులను ఉన్నత అధికారులకు ఎప్పటికప్పుడు చేరావేస్తామని విద్యార్థుల తల్లిదండ్రుల ముందు వెల్లడించారు. వసతి గృహంలో విద్యార్థుల చేర్పించేందుకు అన్ని వేళల అవకాశం ఉంటుంటుందాన్నారు.ఈ కార్యక్రమంలో సాధన సచ్చంద సంస్థ అడిషనల్ కోఆర్డినేటర్ నర్సిములు, విద్యార్థుల తల్లిదండ్రులుశివలిలా, పలువురు విద్యార్థులకు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లింలకు మంత్రివర్గంలో చోటు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

**- తండాలను గ్రామపంచాయతీలుగ మార్చిన ఘనత కెసిఆర్ ది**
**రాబోవు ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలి - మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముస్లింలకు మంత్రివర్గంలో చోటు దక్కలేదని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఎస్టి, మైనారిటీ సెల్ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ పేద ఎస్టి, ముస్లింలకు అందాల్సిన అన్ని సంక్షేమ పథకాలని అందించి, వారి అభ్యున్నతికి కృషి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. స్వాతంత్రానంతరం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చుతామని చెప్పి అన్ని ప్రభుత్వాలు మోసం చేసాయి కానీ రాష్ట్రం ఏర్పడ్డాక తండాలను గ్రామ పంచాయతీలుగ మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. తండాలపై ప్రత్యేక దృష్టి పెట్టి తండాలను గూడాలను గ్రామ పంచాయతీలుగా చేసి గిరిజనుల చిరకాలవాంఛ ప్రకారం పంచాయతీ హెూదా కల్పించారన్నారు. విద్యలో, ఉద్యోగాలలో గిరిజనులు వెనుకబాటులో ఉండరాదని గిరిజన బిడ్డలకు ఎస్టి రిజర్వేషన్ పెంచి గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్ర ప్రజలను గౌరవించేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, అధికారంలోకి వస్తేనే ప్రజలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బంధులను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచేలా ప్రతి నాయకుడు బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ ఒక్కరు ఒక సైనికుడిలా పని చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, జనరల్ సెక్రెటరీ శివకుమార్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, మండల మైనారిటీ విభాగం జనరల్ సెక్రెటరీ చాంద్ పాషా మండల మైనారిటీ విభాగం ఉపాధ్యక్షులు హైమద్ పాషా, వికారాబాద్ పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, మండల ఎస్సి సెల్ విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడు మహిపాల్ నాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు అనిల్, నాయకులు శ్రీనివాస్, రామ్, నాగేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన చదువుతూనే సాధ్యం

**-బాలికల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ**
**-చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి**
**-ఎస్సీ బాలికల వసతి గృహం సంక్షేమ అధికారిని ఎన్ రాధిక**



**తాండూర్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి:-** బాల్య వివాహాల నిర్మూలన కేవలం బాలికల విద్య కొనసాగించడంతోనే సాధ్యమవుతుందని ఎస్సీ బాలికల వసతి గృహం సంక్షేమ అధికారిని ఎన్ రాధికా విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. శనివారం రోజు తాండూరు పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు.బాలికల చదువుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం వెలకట్టలేనిదని గుర్తు చేశారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతోపాటు వసతి గృహాన్ని సందర్శించడం కూడా అంతే ముఖ్యం అన్నారు. వసతి గృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలతో పాటు పాఠశాల విద్యపై ప్రత్యేక ప్రణాళిక ఉంటుందన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించడం పాటు ఆరోగ్య విషయంలో కూడా నిరంతరం నిఘా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజు మహమ్మద్ సలావుద్దీన్,





**ధారూర్ సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందినా మహమ్మద్ సలావుద్దీన్ చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి అంచలు అంచలుగా ఎదిగి ప్రస్తుతం హైదరాబాద్ లోని పాతెనగర్ బిఆర్ఎస్ పార్టి మైనార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.ఎంత ఎదిగిన అయన తన ఊరును మర్చిపోలేదు.స్వగ్రామ మైన నాగసముందర్ గ్రామంలో అన్నా గ్రామానికి సహాయం కావాలి అంటే చాలు తనకు తోచినంత సహాయం చేయడానికి వెనుకాడని యువ నేత మహమ్మద్ సలావుద్దీన్.తను ప్రస్తుతం ఉంటున్న పాతె నగర్ లో ఇటి వాలే వచ్చిన భారీ వర్షానికి వరదలు వచ్చినప్పుడు తన మిత్రులతో కలసి ప్రజలకు వెన్నంటూ ఉండి ప్రజలకు ఆహారం నిత్యావసర సరుకులు అందించడంలో సహాయం అందించారు.అదేవిధంగా తన జన్మస్థలమైన నాగసముందర్ గ్రామంలో ఏ సమస్య వచ్చిన గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ ను చూసి గ్రామంలో ఏం సమస్య ఉందని వివరాలు తెలుసుకొని తనకు తోచినంత ఆర్థిక సహాయం అందిస్తారు.సహాయం చేయడంలో ఆయనకు సాటి లేరు మరెవ్వరు.ఆర్థిక సహాయం అందించడంలో ముందుండే వ్యక్తి మహమ్మద్ సలావ్ ద్దీన్.శనివారం నాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో నీళ్లు రాలేవని గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ లో సమాచారం పెట్టగా హైదరాబాద్ లో ఉన్న ఆయన వెంటనే స్పందించి ఒక్క రోజు ట్రాక్టర్ డీజిల్ ఖర్చును తానే స్వయంగా భరించి ట్రాక్టర్ లో డీజిల్ పోయించి కాలనీ వాసులకు ట్యాంకర్ ద్వారా నీళ్లు అందించడంలో తన వంతు సహాయం చేశాడు.దీంతో గ్రామ ప్రజలు ఆయన చేసిన పనికి గ్రామ ప్రజలు ఆయనను అభినందించారు.